

# తెలంగాణ

## చరిత్ర, సంస్కృతి, సాహిత్యం

(నూతన సిలబస్ ప్రకారం)



డాక్టర్ పడాల జగన్నాథరావు

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్

పోటీ పరీక్షలకు అగ్ర శ్రేణి అక్షర వెలుగు!

# తెలంగాణ చరిత్ర - సంస్కృతి - సాహిత్యం

(నూతన సిలబస్ ప్రకారం)



డాక్టర్ పడాల జగన్నాథరావు

పోటీ పరీక్షలకు అగ్ర శ్రేణి అక్షర వెలుగు!

# తెలంగాణ చరిత్ర - సంస్కృతి - సాహిత్యం

## (నూతన సిలబస్ ప్రకారం)

**డాక్టర్ పడాల జగన్నాథరావు**, లెక్చరర్, ఎం.ఎ., పిహెచ్.డి.
ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గవర్నమెంట్ ఓరియంటల్ కాలేజ్, నల్లకుంట, హైదరాబాద్

సహాయకులు

డాక్టర్ కొప్పిశెట్టి సురేశ్, ఎం.ఎ., ఎంఫిల్, పిహెచ్.డి.

**నవ తెలంగాణ పబ్లిషింగ్‌హౌస్**

*ఎమ్‌హెచ్ భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్, ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర*
*హైదరాబాద్ -20, ఫోన్ : 040 - 27660013*

113644

ప్రచురణ సంఖ్య : 1377

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2015

వెల : ₹ 250/-

ప్రతులకు : నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
ఎమ్.హెచ్. భవన్, ప్లాట్ నెం. 21/1, అజామాబాద్
ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర, హైదరాబాద్ -20
ఫోన్ : 040 - 27660013

బ్రాంచీలు : నవతెలంగాణ పబ్లిషింగ్‌హౌస్ బ్రాంచీలు
హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), ఇ.సి.ఐ.ఎల్.
నల్లగొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్.

ప్రజాశక్తి బుక్‌హౌస్ బ్రాంచీలు
విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి, ఒంగోలు, నెల్లూరు, కాకినాడ.

ముద్రణ : నవతెలంగాణ ప్రింటర్స్ ప్రై. లిమిటెడ్, హైదరాబాద్

# విషయసూచిక


ముందుమాట

అభినందనలు : చుక్కా రామయ్య .................... 6

పోటీ బరిలో గెలిచేదెలా! : జయధీర్ తిరుమలరావు .................... 7

రచయిత ముందుమాట : డా॥ పడాల జగన్నాథరావు .................... 10

| | | | |
|---|---|---|---|
| 1వ అధ్యాయం | : | తెలంగాణ చరిత్ర-సంస్కృతి | 11-36 |
| 2వ అధ్యాయం | : | ప్రాచీన సాహిత్యం | 37-48 |
| 3వ అధ్యాయం | : | తెలంగాణ ఉద్యమ చరిత్ర | 49-104 |
| 4వ అధ్యాయం | : | ఆధునిక సాహిత్యం | 105-134 |
| 5వ అధ్యాయం | : | నవలా సాహిత్యం | 135-146 |
| 6వ అధ్యాయం | : | కథా సాహిత్యం | 147-160 |
| 7వ అధ్యాయం | : | జానపద సాహిత్యం | 161-166 |
| 8వ అధ్యాయం | : | సాహిత్య విమర్శ | 167-196 |
| 9వ అధ్యాయం | : | తెలంగాణ రచయితలు - రచయిత్రులు | 197-226 |
| 10వ అధ్యాయం | : | తెలంగాణ సాహిత్యం (ఆబ్జెక్టివ్ ప్రశ్నలు) | 227-264 |

# అభినందనలు

తెలంగాణ చరిత్ర, సాహిత్యం ఇక్కడ జరిగిన ఉద్యమాలతో పెనవేసుకొని వున్నది. ఉద్యమాలు అకస్మాత్తుగా ఉవ్వెత్తున వచ్చినవి కావు. ఎంతోమంది కార్యకర్తలు రాత్రింబవళ్ళు గ్రామాలు తిరిగి ప్రజా ఉద్యమాన్ని నిర్మించారు. ఆ ఉద్యమాల నుండే ఇక్కడ సాహిత్యం అల్లుకున్నది. ఆ కార్యకర్తలు పండితులు కాకపోవచ్చు. ప్రజల జీవితాలలో తమ జీవితాన్ని తడిపి, అధ్యయనం చేసి, వివిధ దేశాల పోరాటాలను ఆకళింపు చేసుకొని మహా ఉద్యమాన్ని నిర్మించారు. ఫ్యూడల్ సమాజంలో నలిగిపోయిన ఒక ప్రాంతం చారిత్రాత్మకమైన పోరాటం చేయాలంటే ఎంతోమంది కార్యకర్తల త్యాగం అవసరమైందో ఊహించుకోవాల్సిందే. ఆ కార్యకర్తలు సంకలో సంచులు వేసుకొని, పుస్తకాలు పట్టుకొని రాత్రింబగళ్ళు చదువుతూనే అనుభవాలతో దాన్ని సమ్మేళనం చేసి రాసిన సాహిత్యమిది. నాముందు వట్టికోట అళ్వారుస్వామి ఒక తపస్వి. ఊరూరు తిరుగుతూ పుస్తకాలు అమ్మడానికి కాదు. తెలంగాణ రైతాంగం, కార్మికవర్గం పడుతున్నటువంటి ఇబ్బందులను ఆయన ప్రత్యక్షంగా రికార్డు చేశాడు. వారితో కొన్ని రోజులు గడిపాడు. వారి చెమటతో తడిసినాడు. కొన్ని రోజులు తిండి లేక ఊరూరు తిరుగుతూ కార్యకర్తలకు పుస్తకాలు ఇస్తూ, చదివిస్తూ ఉద్యమ కార్యకర్తలను తయారు చేసినాడు.

అందుకే ఈ గడ్డ మీద ఊరూరా కవులు పుట్టుకొచ్చి రచనలు చేశారు. ఆ పాటలు కాగితాల మీద రాయలేదు. ప్రజల నాలుకల మీద రాశారు. అక్షరం ముక్కలు రాని ఆడవారు ఆ పాటలు పాడుతూ నాట్లు వేస్తారు. ఒకవైపు ఉత్పత్తిలో భాగస్వాములు అవుతూనే, మరోవైపు పోరాటమూ చేశారు. ఇదే శ్రమజీవుల సాహిత్యం, ప్రొలిటేరియన్ సాహిత్యం. రష్యాలో గోర్కీ పుట్టాడు. తెలంగాణలో యాదగిరి పుట్టాడు. గోర్కీని సోవియట్ యూనియన్ ప్రపంచానికి చూపిస్తే, తెలంగాణ ఉద్యమం యాదగిరిని చూపించింది. యాదగిరిని చాలామంది చూడలేదు కాని ఆయన సాహిత్యం అందరికీ సుపరిచితం. అదే మాదిరిగా దాశరథి గురించైతే చెప్పాల్సిన అవసరమే లేదు. ఆయన రుద్రవీణ ప్రపంచానికి తెలుసు. నిజామాబాద్ జైలు గోడల మీద రాసిన సాహిత్యం నవతెలంగాణ ప్రపంచానికి చూపించాలని ముందుకొస్తున్నది. పేరు కోసం కాకుండా నవలా ఉద్యమంగా, కలాల నుండి జారినటువంటి అక్షరాలను తెలంగాణ ప్రజలకు పరిచయం చేసే అవకాశం లభించినందుకు సంతోషిస్తూ...

ఈ సాహిత్యం నుండి పెకిలినటువంటి నినాదమే "దున్నేవాడిదే భూమి". ఇది ఎన్నో దేశాల విప్లవాలకు ఊతమిచ్చింది. రాబోయే కాలంలో దాస్య విముక్తి కావల్సిన వర్గాలకు, దేశాలకు ఈ తెలంగాణ సాహిత్యం ప్రేరణగా నిలుస్తుందని ఆశిస్తున్నాను. తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, సాహిత్యాన్ని ముప్పేటగా సమన్వయం చేసి అందజేయాలనే ఈ రచయిత సంకల్పం స్ఫూర్తిదాయకం. ఈ పుస్తకం తప్పక చదవండి.. చదివించండి.

**- చుక్కా రామయ్య**

# పోటీ బరిలో గెలిచేదెలా!

**తె**లంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి దఫా పోటీ పరీక్షల కోసం చదవడం నిజంగా పరీక్షే.

తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తున్న సందర్భంగా చరిత్ర, సాహిత్య చరిత్ర, సాంస్కృతిక రంగాలలో అన్యాయం జరిగిందని, వివక్షకు లోనైందని గొంతెత్తి ప్రశ్నించడం జరిగింది. అలాంటి అంశాలలో ఇప్పుడు తెలంగాణా దృష్టికోణంలోంచి లోతుగా చరిత్ర, సాహిత్యం, సంస్కృతులను కొత్తగా, లోతుగా చూసే అవసరం ఏర్పడింది. ఈ అధ్యయనానికి కొత్త ఆధార గ్రంథాలు, సమాచార గ్రంథాలు, పోటీ పరీక్షానుకూల పుస్తకాలు కావాలి. తీసుకురావాలి. ఏడాది గడిచినా అటువంటి ప్రయత్నాలు జరగవలసినంతగా జరగలేదు. లోగడ వచ్చిన గ్రంథాలు, వెలుగు చూసిన కొంత సమాచారాన్ని మార్చి, కూర్చిన పుస్తకాలు కొన్ని అందుబాటులోకి వచ్చాయి.

నిజానికి రాష్ట్రం ఏర్పడిన ఏడాదిన్నర కాలం తక్కువదేమీ కాదు. రాష్ట్రావతరణ నుండే చరిత్ర, సాంస్కృతిక రంగాలపై మరింత లోతైన పరిశోధన, అన్వేషణ కొనసాగవలసి ఉండింది. ఆ దిశగా ప్రభుత్వ శాఖలు, విశ్వవిద్యాలయాలు, విద్యాత్మక సంస్థలు చొరవ చూపలేదు. ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నది నిజం. దాని వల్ల ఈ రంగాలలో జరగవలసిన అధ్యయనం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంది. అయితే తెలంగాణాకి చెందిన వెలుగు చూడని కొంత సమాచారం చాలానే ఉండిపోయింది. అది ఏదో ఒక రూపంలో ఇప్పుడు అచ్చవుతున్నది.

ముఖ్యంగా చాలా దిన పత్రికలు పోటీ పరీక్షల సమాచారాన్ని అందిస్తున్నాయి. కొన్ని పుస్తక ప్రచురణ సంస్థలు కూడా ఈ అవసరాన్ని తీర్చే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఐనా విద్యార్థులకు అందవలసినంత సులభంగా అందవలసిన సమాచారం అందడం లేదన్నది నిజం.

చారిత్రక విషయాలలో అక్కడక్కడ పూరకాలు చేసి నిర్దిష్ట తెలంగాణా చరిత్ర రచన చేయవలసే ఉంది. నిజానికి చరిత్ర రచన నమూనా సాహిత్య చరిత్ర నమూనాకి దోహదపడుతుంది. సాంప్రదాయిక చరిత్ర రచనా విధానం ఇప్పుడు అంతగా పనికిరాదు. ఆ మూస విధానం కొత్తగా ఏర్పడిన తెలంగాణా చరిత్రకి అంతగా నప్పదు. దానివల్ల అసలు ప్రత్యేకతలు, విలక్షణతలు బయటకురావు. కాబట్టి విధానం, ప్రశ్నల రూపకల్పన కూడా కొత్త అవసరాలను గమనించి ఆ రీతిలో తీర్చిదిద్దవలసి ఉంది. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో రూపొందిన సాహిత్య చరిత్రలో చోటుచేసుకోని అనేక విశిష్ట కోణాలు విద్యార్థులకు ఇప్పుడు అందించవలసి ఉంది. వాటిని ఈ ఏడాది ఎలాగూ పాఠ్యాంశాలలో సమగ్రంగా చర్చించలేదని భావిస్తున్న తరుణంలో ఆ విధంగా సమాచారానికి తెలంగాణీయతని అద్దవలసి ఉంది. ఇది మాత్రమే పోటీ పరీక్షలలో తెలంగాణా స్వరూప స్వభావాలకి అద్దం పడుతుంది.

నిజానికి చరిత్ర గతానికి సంబంధించినదై ఉంటుంది. కాబట్టి చాలా విషయాలు 'సెటిల్' అయి ఉంటాయి. కాని ఆధునిక, వర్తమాన చరిత్ర, సాహిత్యం, సంస్కృతుల గురించి రాసేప్పుడు చాలా జాగ్రత్త అవసరం. ఈ రంగాలలో పేర్కొనే అంశాలలో నిలకడతనం కనిపించదు. ఒక రచయితని నవలాకారుడిగా పేర్కొంటాం. కాని మరో ఐదేళ్ళల్లో అతను గొప్ప కథలు రాసి కథకుడిగా స్థిరపడతాడు. మనం ఇప్పుడు అడిగిన ప్రశ్న అప్పుడు తప్పు అవుతుంది. అలాగే తెలంగాణా సంస్కృతి సజీవమైనది. అందుకు సంబంధించిన కొన్ని అనుశీలనలు మారుతుంటాయి. మారిన దశలో పూర్వపు మన అవగాహన తప్పు అవుతుంది. జిల్లాల వారిగా అడిగే ప్రశ్నలు రేపు కొత్త జిల్లాల ఏర్పాటుతో సంశయం చోటు చేసుకునే వీలు ఉంటుంది. అప్పుడు సమాచారం ఏ జిల్లాకి చెందిందో నిర్దుష్టంగా చెప్పలేం. పోటీ పరీక్షల్లో ప్రశ్నలు అలా అడిగి ఉంటే విద్యార్థులను తికమక పెట్టినట్లే. జవాబు సాధారణీకరింపబడిన విషయాలపై అడగాలి. అలా రాయడం మంచిది. ప్రశ్న సైతం ఆ విధంగానే అడగబడాలి. అడిగే ప్రశ్నలో వైరుధ్యం ఉండకూడదు. ఉదాహరణ – బతుకమ్మలో వాడే పూలు ఏవి? అని అడగడం వల్ల తెలంగాణా సంస్కృతిని, బతుకమ్మ పండగని పరీక్ష పత్రంలో చోటు కలిగించడం తప్ప ఆ ప్రశ్నకి నిర్దుష్టమైన సమాధానం రాయడం కష్టం.

కొందరు గునుగు పూవు అని రాస్తారు. అది తప్పు కాదు. మరికొందరు తంగేడు అని రాస్తారు. అదీ తప్పుకాదు. మరి ఏది రైటు? రెండూ రైటే. కాని తంగేడు అన్నదే కరెక్టు. గునుగు పువ్వు లేకుండా బతుకమ్మ ఉండవచ్చు. కాని తంగేడు లేని బతుకమ్మ ఉండదు. కొన్ని ప్రాంతాలలో బతుకమ్మ పైన గుమ్మడి పువ్వు తప్పనిసరిగా ఉండాలనే నియమం ఉంది. అది లేని బతుకమ్మ అసలు బతుకమ్మ కాదు. ఇలాంటి సమస్యలకు తావు ఇవ్వకుండా ప్రశ్న ఉండాలి. ఆ ప్రశ్నని మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలో గునుగు లేదా తంగేడు ఒక్కటే ఇచ్చి మిగతా బతుకమ్మలో పెట్టగూడని పూలను పేర్కొనాలి. అలా అడిగితే అది సరైన అవగాహన కలిగిన ప్రశ్న అవుతుంది. దానికి జవాబు కూడా సరిగ్గా రాస్తారు. ఈ విధానం పాటించకపోతే టి.పి.పి.ఎస్.సి. స్థాయి తగ్గిపోయే అవకాశం ఉంది.

అసలే విద్యార్థులు సమాచార స్పష్టత లేని రచనలు చదివి తికమక పడుతున్నారు. పరీక్షల్లో కూడా తికమకకు గురిచేసే ప్రశ్నలు ఇవ్వడం భావ్యం కాదు. అంటే ఈ తికమకలలోంచి రేపు ఎన్నికకాబడిన ఉద్యోగులు విధి నిర్వహణలో సైతం స్పష్టతకు దూరమవుతారు.

అందుకే స్థిరం కాని చరిత్ర, సాహిత్య సాంస్కృతిక రంగాలపై ప్రశ్నలు స్పష్టంగా నిర్దుష్టంగా ఉండేట్లు చూడగలగాలి. ఇందుకు తెలంగాణా మేధావులు కూడా బాధ్యత వహించాలి. ఇలాంటి మౌలిక విషయాలలో సీరియస్‌గా ఆలోచించాల్సిన టి.పి.పి.ఎస్.సి. యాంత్రిక విధానాలనే అనుసరించడం భావ్యం కాదు. అందుకే ప్రస్తుతం ఏదో ఓ రూపంలో విద్యార్థులకు సమాచారం అందించే వారికి కొన్ని మార్గదర్శక సూత్రాలు, కొంత అవగాహన కలిగించవలసి ఉంది. ఈ రంగంలో కృషి చేస్తున్న వారికి లోతైన అవగాహన కలిగించే ప్రయత్నం పేరుపొందిన విద్యాసంస్థలు, ప్రచురణ సంస్థలు, కోచింగ్ సెంటర్లు కలగలసి ఆలోచించాల్సి అవసరం ఉంది. ఈ కోణంలో కృషి సాధ్యమా కాదా అని కాదు. ఆ దిశగా ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉందా లేదా ఆలోచించాల్సి ఉంది.

అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అని ఒక నానుడి. కాని, ఇప్పుడు చెప్పేవాడికి ప్రశ్నించేవాడు లోకువ కాకూడదని అనిపిస్తుంది. వెరసి తెలంగాణీయత అవగాహనకు ఏ రకంగా భంగం కలగకూడదు.

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారు పోటీ పరీక్షల కోసం తయారు చేయబడిన ఈ పుస్తకంలో చాలా విస్తృతంగా అంశాలను పొందుపరచడం జరిగింది. ఐతే సంస్కృతి విభాగంలో జానపద విజ్ఞానం, కళలు, ప్రదర్శనలు ఇంకా ఎక్కువగా చోటు కల్పించాల్సిన అవసరం ఉంది. ఈ రంగం తెలంగాణా ప్రత్యేకత. ఇక్కడి కళాత్మక ప్రదర్శనలు దేశవ్యాప్తంగా పేరు పొందాయి. చిందు భాగోతం, ఒగ్గు కథ, మందహెచ్చులు, కిన్నెర వాద్యాలు వంటివి ఇక్కడే ఉన్నాయి. ఇక తెలంగాణాకే ప్రత్యేకమైన జాంబపురాణం, సర్వాయి పాపన్న ప్రదర్శనలు, కథా కథనాల వంటి వాటిని విద్యార్థులకు తప్పక పరిచయం చేయవలసి ఉంది. ప్రశ్నలు అడిగే నిపుణులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగే పరీక్షా పత్రంలాగా రొడ్డకొట్టుడు ప్రశ్నలు ఇవ్వకూడదు. నిపుణులకు, ప్రశ్నలు ఇచ్చేవారికి కూడా ఇలాంటి పుస్తకాలు కొత్త ఆలోచనలు కలిగించే రీతిలో తయారు చేయాలి.

అయితే ప్రస్తుత దశలో ఇలాంటి పుస్తకం తయారు చేయడం కష్టమైన పనే. వివిధ భాగాలలో ప్రశ్నలు పునశ్చరణ అయినట్లు అనిపించినా ఆ ప్రశ్నలు అడిగే తీరు, విధానాన్ని బట్టి తయారు చేయడం జరిగింది.

ఈ పుస్తకం పూర్తిగా చూసిన తరువాత కలిగిన అభిప్రాయం ఏమంటే –

పరీక్షల కోసం తయారయ్యేవారు మొదట దేనిని ఎలా చదవాలి. కోచింగ్ సెంటర్లలో తరగతులకు హాజరయ్యేవారు సైతం ఎలా చదివితే బాగుంటుంది అనే ఆలోచన రాకమానదు.

బిట్స్ పుస్తకాలు చివరన చదవడం ఒక పద్ధతి. చరిత్ర, సాహిత్యం, సాంస్కృతిక రంగాలకి సంబంధించిన వివరణాత్మక పుస్తకాలు ముందు చదివి ఆ తరువాత బిట్స్ చదవడం ఒక పద్ధతి. నిజానికి ముందుగా చక్కటి బిట్స్ పుస్తకాలు చదవడం వల్ల ఒక సమగ్ర అవగాహన సులభంగా కలిగే అవకాశం ఉందని అనిపిస్తున్నది. ఆ తరువాత వివరణాత్మక సమాచార గ్రంథాలు చదవడం మరో పద్ధతి. చిన్న ప్రశ్నలైనా కొన్ని ఆలోచనాత్మక అవగాహన కలిగించడంలో ప్రేరేపిస్తాయి. మనసుకి అంటిపెట్టుకున్న చిన్న బిట్లు విశాల అవగాహనకి చేరువ చేస్తాయి. ఏ పద్ధతిలో చదివినా పరీక్షా విధానం దృష్ట్యా విద్యార్థికి ఇలాంటి పుస్తకాలు ఉపయోగపడతాయి.

సమగ్రత నుంచి సంక్షిప్తత, సంక్షిప్తత నుంచి సమగ్ర అధ్యయనానికి చేరడమే లక్ష్యం కావాలి. విద్యార్థి కూడా పోటీ పరీక్షల కోసం చదివిన చదువు, సేకరించిన సమాచారం, పెంచుకున్న అవగాహనను గెలుపు ఓటముల ప్రసక్తి లేకుండా తెలంగాణా కోసం ఉపయోగించాలి. విద్యాత్మక రంగాన్ని, సామాజిక రంగాన్ని బాగుచేసుకోవాలని, ఆ దిశగా ఆలోచించాలని విద్యార్థులను కోరుతున్నాను. ఏ విధంగానైనా తెలంగాణా నిర్మాణం గట్టిగా, ప్రయోజనాత్మకంగా జరగాలని ఆకాంక్ష. పోటీ పరీక్షలు ఒక 'బహానా'. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ...

**- జయధీర్ తిరుమలరావు**
విజిటింగ్ ప్రొఫెసర్
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్

# రచయిత మాట

**పో**టీ పరీక్షలకు ఆబ్జెక్టివ్ తరహాలో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు జవాబులు గుర్తించాలి. ఈ తరహా ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించడం అంత సులభం కాదు. సబ్జెక్ట్‌పై స్పష్టత, అవగాహన ఉండడానికి ముందుగా భావనలు (కాన్సెప్ట్స్) అర్థం కావాలి. అందుకోసం ప్రతి అధ్యాయంలో ముందుగా వివరణాత్మక సమాచారం (డిస్క్రిప్టివ్ మెటీరియల్) పొందుపరిచాం. తెలంగాణ సాహిత్యాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యంగా విభజించి సమకాలీన సాహిత్య ప్రక్రియలను ఇందులో పొందుపరిచాము. ప్రతి అధ్యాయంలో వివరణాత్మక సమాచారం (డిస్క్రిప్టివ్ మెటీరియల్) చదివిన తరువాత అంశాల వారీ బిట్ బ్యాంక్, అప్పటి వరకు చేసిన సాధనను పరీక్షించుకునేందుకు ప్రాక్టీస్ ప్రశ్నలు, ఆ తరువాత మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉన్నాయి. ఈ తరహాలో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యాలను వివరిస్తున్న పుస్తకం ఇది. ప్రత్యేక శ్రద్ధతో, నూతన సిలబస్‌తో ఈ పుస్తకాన్ని రూపొందించాము. సివిల్స్, గ్రూప్–I, గ్రూప్–II, గ్రూప్–III, గ్రూప్–IV, జె.ఎల్., డి.ఎల్., తెలుగు పండిట్ (TPT), ఎస్.ఐ. ఆఫ్ పోలీస్, జర్నలిజం, అన్ని విశ్వవిద్యాలయాల NET, SET, M.A. ఎంట్రన్స్, D.S.C. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ ఉద్యోగానికైనా, దానికి సంబంధించిన ఏ పోటీ పరీక్షకైనా ఈ పుస్తకం ఉపయోగపడుతుంది. మాకు అందుబాటులో వున్న సమాచారంతో ఈ పుస్తకాన్ని రాశాం. శాతవాహనుల కాలం నుండి నేటి వరకు అన్ని అంశాలను స్వల్ప వ్యవధిలో ప్రిపరేషన్‌కు ఉపయుక్తంగా ఉండేట్లు రూపొందించాం. ఈ పుస్తకంలో తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రత్యేకంగా రూపొందించాం. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరియు విశ్వ విద్యాలయాలు నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు ఈ పుస్తకం ఒక వెలుగుదివ్వె వంటిది. పరీక్షార్థులు, సాహిత్య విద్యార్థులు ఈ పుస్తకాన్ని ఆదరించి ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం. నా కోరికను మన్నించి ఈ పుస్తక ప్రచురణకు ముందుకు వచ్చిన నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గుడిపూడి విజయరావుగారికి, జనరల్ మేనేజర్ కోయ చంద్రమోహన్‌గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

చివరిగా చుక్కా రామయ్యగారి గురించి చిన్న మాట చెప్పాలనుకుంటున్నాను. విద్యావేత్త, గణిత మర్మజ్ఞుడు డాక్టర్ చుక్కా రామయ్యగారు అంటే నాకు చాలా ఇష్టం. నన్ను ప్రత్యేకంగా ఎంపిక చేసి వారి ఆధ్వర్యంలో అపుడు నడపబడుతున్న గురుకుల విద్యాపీఠం ఇబ్రహీంపట్నం స్కూలుకు, కాలేజీకి అధ్యాపకుడిగా పంపారు. అది నా జీవితంలో మరపురాని సంఘటన. అక్కడే అధ్యాపకుడిగా తీర్చిదిద్దబడ్డాను. ఆ తరువాత ప్రజాశక్తి దినపత్రికలో 'దీపిక' (పోటీ పరీక్షలకు ప్రత్యేక సంచిక) లో ప్రతి వారం రామయ్యగారి వ్యాసం ముందు, ఆ తరువాత నా వ్యాసాలు వస్తూండేవి. ఆ వ్యాసాలను చదివి ఎంతో స్ఫూర్తి పొందాను. అందుకు వారికి నా ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు. అదే విధంగా నాకు మరొక గురువులైన జయధీర్ తిరుమలరావుగారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ పుస్తకాన్ని రూపొందించడంలో విశేషంగా సహాయపడిన డాక్టర్ కొప్పిశెట్టి సురేశ్‌గారికి నా అభినందనలు.

**- డా॥ పడాల జగన్నాథరావు**

## 1వ అధ్యాయం

# తెలంగాణ చరిత్ర - సంస్కృతి

**తె**లంగాణ సంస్కృతిని ప్రత్యేకంగా మనం అధ్యయనం చేస్తున్నప్పుడు చరిత్రగతిలో దానికి సంబంధించిన వివిధ కాలాలు, పర్యావరణ స్థితిగతులు, తద్వారా నెలకొన్న రాజకీయ, ఆధ్యాత్మిక, సాంస్కృతిక అంశాలను హేతుబద్ధంగా విశ్లేషించుకోవలసిన అవసరం ఉంది. సంస్కృతిని ఆంగ్లంలో 'కల్చర్' అంటారు. ఇది లాటిన్‌లో 'టూ కల్చర్' అనే మూలపదం నుండి ఏర్పడింది. డి.డి. కోశాంబి విశ్లేషణలో సంస్కృతి అంటే ప్రజల అందరి జీవిత విధానం, వారి జీవన రీతిలో ముఖ్యాంశాలను తెలియజేయటం. ఐక్యరాజ్య సమితి నిర్వచనం ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, పర్యావరణ, భావోద్వేగ అంశాలు ఆ సమాజ సంస్కృతి అవుతాయి. ఇవేకాక కళలు, భాష, జీవన విధానం, విలువలు, సంప్రదాయాలు, విశ్వాసాలు ఇవన్నీ కూడా సంస్కృతిలో అంతర్భాగమే. ఇక తెలంగాణ ప్రత్యేకతను గమనిద్దాం.

తెలంగాణలో గోదావరి తీరంలోని పర్ణశాలను (భద్రాచలం దగ్గర) సీతా, రామలక్ష్మణులు కొంతకాలం నివాసముండిన ప్రాంతంగా చెప్పుకుంటారు. కాళిదాసు తన ప్రసిద్ధ కావ్యం మేఘసందేశంలో రామగిరిని వర్ణించాడు. ఇది కరీంనగర్ సమీపంలో వుంది. గ్రీకు రాయబారి మెగస్తనీస్ తన ఇండికా గ్రంథంలో దక్షిణ భారతదేశ రాజులకు బలమైన 30 కోటలున్నట్లు పేర్కొన్నాడు. అందులో శాతవాహనుల రాజధాని కోటిలింగాల ఒకటి. గోదావరి దక్షిణ తీరంలో కరీంనగర్ జిల్లా ధర్మపురికి దగ్గరలో ఉన్న చారిత్రక గ్రామం కోటి లింగాల. దానికి అతి దగ్గరలో కాళేశ్వర క్షేత్రం ఉంది. ఆంధ్రదేశమున వర్ధిల్లుతున్న త్రిలింగ క్షేత్రాలలో కాళేశ్వరం ఒకటి (మిగిలిన రెండు – కృష్ణానదికి దక్షిణ తీరంలో కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం). ఈ విధంగా అతి ప్రాచీన కాలం నుండి తెలంగాణ చరిత్ర – సంస్కృతి విరాజిల్లుతున్నాయి.

తెలంగాణకు భారతదేశ చరిత్రలోనే ఒక ఉత్కృష్ట స్థానం ఉంది. భారతదేశ ఉత్తర దక్షిణా పథాలను కలుపుతూ ఒక విశిష్ట స్థానంలో ఉండటం వల్ల ఉత్తర, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల సంస్కృతీ ప్రభావాలకు తెలంగాణ ప్రాంతం త్రివేణి సంగమమైంది. ఆర్య, ద్రవిడ సంస్కృతీ

స్రవంతులకు కూడలియై వాటి సమ్మేళనం ద్వారా ఒక విశిష్ట సంస్కృతిని రూపొందించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించింది.

**తెలంగాణ చారిత్రక నేపథ్యం :** తెలంగాణకు చారిత్రకంగా సుదీర్ఘ చరిత్ర వుంది. గుణాఢ్యుడు, హాలుడు వారి బృహత్కథ, గాథా సప్తశతి గ్రంథాల ఆధారంగా పరిశీలించినప్పుడు ఈ గ్రంథాలు క్రీ.శ. 1వ శతాబ్దం నుండి శాతవాహనుల ప్రాబల్యంలో వికాస దశలో వున్నట్లు అవగతమవుతుంది. పై రెండు గ్రంథాల ఆధారంగా ఈ ప్రాంతం చరిత్రలో సంస్కృతి, సాహిత్యం, ప్రత్యేక నాగరికత వున్నట్లు తెలుస్తుంది. మతపరంగా పరిశీలించినపుడు బౌద్ధం అశోకుని కంటే ముందే ఈ ప్రాంతంలో ప్రబలంగా వున్నట్లు శాసనాలు ఆధారాలుగా, గత కాలపు కీర్తికి చారిత్రక ఆధారాలుగా నిలిచాయి.

ఒక జాతి అభివృద్ధి మార్గమున నడిచిన రీతిని సంస్కృతి అంటున్నారు. వ్యక్తి చేయు అభివృద్ధి ప్రయత్నమును సంస్కారం అనవచ్చును. సంఘము నందలి దురాచారములు సవరించుటకో, నిర్మూలించుటకో ప్రాథమిక దశ నుంచి ఉన్నత దశకు చేరుటకు చేయు ప్రయత్న పరంపరలే సంస్కృతి. జాతులు గాని, సంఘములు గాని భౌతికముగా, మానసికముగా ఉచ్చదశ నొందుటకై నిరంతరం ప్రయత్నించడమే సంస్కృతి. సాధారణంగా సంస్కృతికి పర్యాయపదంగా నాగరికత చెప్పబడుతున్నది. ఒక జాతి లేక సంఘము యొక్క వేష భాషా వైఖరులే నాగరికత. ఒక సమూహము లేక దేశమునందలి ప్రజల వ్యవహార శైలి, వేష భాషలందు కనబరుచు పరిణతి, వారి రాజకీయ, సాంఘిక, మత, వైవిధ్యాన్ని నాగరికత తెలుపుతుంది. సంస్కృతి నాగరికతకు సూక్ష్మభేదము పాటించి చెప్పిన సంస్కృతి మానవుని ఆత్మధర్మమును, నాగరికత దేహధర్మమును తెలియజేయును. దేశ భేదములను బట్టి ఆయా ప్రాంతాల ప్రజలు వివిధ ఆచార వ్యవహారములు, వేషభాషలు పాటింతురు. ఇవియే వారి నాగరికతను తెలియజేయును.

తెలుగు సంస్కృతికి తెలంగాణే పుట్టినిల్లు. మొదట తెలంగాణ ప్రాంతమే కవులకు నిలయంగా ఉన్నదని బి.ఎన్.శాస్త్రి, నేలటూరు వెంకట రమణయ్య, పి.వి. పరబ్రహ్మశాస్త్రి వంటి వారి పరిశోధనల ద్వారా తెలుస్తుంది. శాతవాహనుల తర్వాత కాకతీయుల వరకు, కాకతీయుల నుండి కుతుబ్‌షాహీల వరకు తెలంగాణ ఎంతో రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకొన్నది. ఈ కాలంలో తెలుగు ఇస్లాం సంస్కృతులు కలిసిపోయి ఒక సహజీవన సంస్కృతి రూపొందిందని చరిత్రకారులు నిరూపించారు. శాతవాహనుల దగ్గర నుండి నేటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు చరిత్రను పరిశీలిస్తే తెలంగాణ ప్రాంతం తనదైన ఒక ప్రత్యేక ముద్ర కలిగిన దేదీప్యమాన సంస్కృతితో విరాజిల్లిందనేది స్పష్టమౌతుంది.

కరీంనగర్ జిల్లా కోటిలింగాల వద్ద లభించిన కొన్ని నాణెములపై శ్రీముఖ శాతవాహన అనే ముద్ర ఉన్నది. ఈ శ్రీముఖ శాతవాహనునికి ఆంధ్ర సామ్రాజ్య స్థాపకుడిగా పేరున్నా అది మొదట తెలంగాణ ప్రాంతమే. శ్రీముఖుడు శాతవాహన సామ్రాజ్యానికి మూల పురుషుడనీ, అతడు కోటి లింగాలకు తన రాజధాని చేసుకొని పరిపాలించాడని, ఆ తరువాత తన రాజ్యాన్ని విస్తరించాడని చరిత్రకారులు భావిస్తున్నారు.

హాలుడు రచించిన గాథాసప్తశతి–ఏడు వందల గాథల సంకలనం. గాథ అనగా గానము చేయదగినదని అర్థం. శాతవాహనుల కాలంలో ఈ గాథలను పాటలుగా పాడుకునే వారని తెలుస్తున్నది. గాథాసప్తశతి ప్రాకృతభాషలో కూర్చబడింది. అతి ప్రాచీన కాలంలో జన సామాన్యంలో ప్రాకృత భాషలు వాడుక భాషలుగా వుండేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాకృత భాషల్లో ఎక్కువ వాడుకలోనున్న పదాలను సేకరించి వాటిని సంస్కరించి 'సంస్కృతం' అన్న పేరున సంస్కృత భాషను రూపొందించారు. ఆ తరువాత రాను రాను సంస్కృతం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందింది. ప్రాకృత భాషలోని ఎన్నో గ్రంథాలు చారిత్రక కారణాల వల్ల కనుమరుగై పోయాయి. ప్రాకృత భాషల్లోని కొన్ని గ్రంథాలు ఆంగ్లం, జర్మనీ వంటి పాశ్చాత్య భాషల్లోకి అనువదించబడ్డాయి. ఈ విధంగా ప్రాకృత భాషల్లో మిగిలిన గ్రంథాల్లో గాథా సప్తశతి ఒకటి. బృహత్కథ పైశాచీ భాషలో రచింపబడింది. అది కూడ ప్రాకృత భాషే. బృహత్కథ ఆధారంగా సోమదేవసూరి కథా సరిత్సాగరం సంస్కృతంలో రచించాడు. దీన్ని సి. హెచ్.టౌనీ ఆంగ్లంలో రెండు సంపుటాలుగా ప్రచురించాడు. గాథాసప్తశతిలో ఏడు వందల గాథలను మూడు వందల కవులు రచించారని తెలుస్తుంది. భువనపాలుడు అనే గ్రంథ వ్యాఖ్యాత ఇందులోని కవుల సంఖ్య 384 ఉన్నట్లు పేర్కొన్నాడు. గాథా సప్తశతి మూడోగాథలో హాలుని పేరు ఉంది. అందువల్ల ఈ గ్రంథ కూర్పరి హాలుడే అనే అభిప్రాయం ఏర్పడింది. ఈ గ్రంథాన్ని మొట్టమొదటిసారిగా వెలుగులోనికి తెచ్చినవాడు బాణభట్టు. జర్మనీ పండితుడు వెబరు జర్మనీ భాషలో టీక దీనికి రాశాడు.

గాథా సప్తశతిని రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ 1931లో తెనిగించారు. దీనికి ముందుమాటను కట్టమంచి రామలింగారెడ్డి సమకూర్చారు. రెండవ ముద్రణను ఆంధ్ర సారస్వత పరిషత్తు (ఇప్పుడు దీనిని తెలంగాణ సారస్వత పరిషత్తుగా మార్చారు) ప్రచురించింది.

## బిట్ బ్యాంక్

**1. ములక రాజ్యం రాజధాని ఏది?**

జ. ప్రతిష్ఠానపురం (పైఠాన్)

**2. నాడు ఉత్తర-దక్షిణ ప్రధానమార్గం ఏ రాజ్యం గుండా వుండేది?**

జ. ములక రాజ్యం గుండా

**3. విదేశాలలోని బౌద్ధులు ములక రాజ్యాన్ని ఏమని పిలిచేవారు?**

జ. మంజీరకమని పిలిచేవారు

**4. తెలంగాణను (అశ్మక రాజ్యం) మగధ ఆక్రమించుకున్నప్పుడు మగధ రాజ్యం ఎవరి పరిపాలనలో ఉండేది?**

జ. నందరాజులు

**5. నందరాజుల అనంతరం మగధను ఎవరు పరిపాలించారు?**

జ. మౌర్యులు

**6. మౌర్యుల కాలంలో అశ్మిక రాజ్యం భాగంగా ఉండేదనడానికి ఆధారం ఏమిటి?**

జ. అశోకుని శిలా శాసనం ఆధారంగా చరిత్రకారులు నిర్ధారించారు.

**7. మౌర్యుల కాలంలో పర్యటించిన విదేశీ యాత్రికుడు ఎవరు?**

జ. మెగస్తనీసు

**8. మెగస్తనీసు ఆంధ్రులకు ఎన్ని దుర్గాలున్నాయని పేర్కొన్నాడు?**

జ. 30 దుర్గాలు

**9. మెగస్తనీసు పేర్కొన్న దుర్గాలు ఏవి?**

జ. కదంబపూర్, పౌదన్యపురం, పిదుండ, ముషిక, ధూళికట్ట, పెదబొంకూరు, ఫణిగిరి, కొండాపురం, కోటి లింగాల, గాజులబండ మొదలైనవి

**10. కదంబపూర్‌ను నేడు ఏమని పిలుస్తున్నాము?**

జ. కరీంనగర్

**11. పౌదన్యపురాన్ని నేడు ఏ పేరుతో పిలుస్తున్నాము?**

జ. బోధన్

**12. శాతవాహనుల కాలంలో గొప్పగా వెలుగొందిన ప్రాంతమేది?**

జ. కోటిలింగాల

**13. శాతవాహనుల మొదటి రాజధాని ఏది?**

జ. కోటిలింగాల

**14. శాతవాహనులకు చెందిన పలు నాణాలు ఏ ప్రాంతంలో దొరికాయి?**

జ. కోటిలింగాల

**15. శాతవాహనుల తొలి కేంద్ర స్థానం ఏది?**

జ. గోదావరీ తీరంలోని తెలంగాణ ప్రాంతమేనని పరిశోధకులు నిర్ణయించారు

**16. తెలంగాణలో తొలి తెలుగు గద్య శాసనమేది ?**

జ. కొరివి శాసనం

**17. ఇక్ష్వాకుల రాజ్యంలో తెలంగాణలోని ఏ ప్రాంతాలు భాగంగా ఉండేవి?**

జ. తెలంగాణ తూర్పు ప్రాంతాలు భాగంగా ఉండేవి

**18. ఇక్ష్వాకుల రాజధాని ఏది?**

జ. విజయపురి

**19. ఇక్ష్వాకుల కాలంలో ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని ఎవరు పాలించారు?**

జ. వాకాటకులు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telangana+Charitra+Samskruti+Sahityam**

* * *